# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.
DASHANEWS
.COM

బుధవారం
27 08 2025

సంపుటి 1 సంచిక 119

పేజీలు : 02

UDYAM /
TS-09-0148996







# వై కె లాబొరేటరీస్ కి ఎన్ఐపిహెచ్ఎం సర్టిఫికెట్



## పెస్టిసైడ్స్ లేని ప్రొడక్ట్ లను అందజేస్తున్న వైకె లాబరేటరీస్ కి అరుదైన గౌరవం

### తెలుగు రాష్ట్రాలలో ఎన్ఐపిహెచ్ఎం సర్టిఫికెట్ ను సొంతం చేసుకున్న వైకె లాబరేటరీస్

### వై కె లాబొరేటరీస్ వారి మందులతో పండించిన వరి , మినుము , మిరప ఉత్పత్తులను పరీక్షించి సర్టిఫికెట్ అందజేసిన ఎన్ఐపిహెచ్ఎం (NIPHM)

### గర్వంగా ఉంది: ఎల్. వెంకటరమణా రాయుడు, వైకె లాబరేటరీస్ అధినేత

**దశ, హైదరాబాద్:** పెస్టిసైడ్స్ లేని వరి , మిరప,మినుములును అందజేయడంలో ముందంజలో ఉన్న వైకె లాబరేటరీస్ కంపెనీకి అరుదైన గుర్తింపు లభించింది. దాదాపు ఇండియాలోనే ఎవరికి దక్కని ఈ అవకాశం వైకే ల్యాబరేటరీస్ కంపెనీ సొంతం చేసుకుంది. పెస్టిసైడ్స్ లేని ప్రోడక్టను అందజేస్తున్న వైకె లాబరేటరీస్ ప్రోడక్ట్ లో క్వాలిటీని గుర్తించిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ (NIPHM) సర్టిఫికెట్ను అందజేసింది. వివరాల్లోకి వెళితే తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలో ఉన్న వై కె లాబరేటరీస్ గత కొన్ని సంవత్సరాలుగా పెస్టిసైడ్స్ లేని ప్రోడక్టను రైతులకు నాణ్యతగా అందజేస్తోంది. ఇప్పటికే పలు సర్టిఫికెట్ లను సొంతం చేసుకున్న ఈ కంపెనీ ఇటీవల బియ్యానికి, మినుములకు పెస్టిసైడ్స్ లేని వాటిగా గుర్తించి చాలా అరుదుగా లభించే ఎన్ఐపిహెచ్ఎం కేంద్ర ప్రభుత్వం సర్టిఫికెట్ను అందజేసింది. పెస్టిసైడ్ కెమికల్స్ ఎలాంటి అవశేషాలు లేకుండా వరి, మినుములు, మిరప ఇతరత్రా కూరగాయలను పండించి రైతులను జీరో పెస్టిసైడ్స్ కెమికల్ ఫ్రీ పంటలను పండించడంలో చేయూతనిస్తుంది. వైకె లాబరేటరీస్ బొటానికల్ ప్రొడక్ట్స్ ల తో, ఎలా పండించాలో సర్టిఫికెట్ తో సహా రైతులకు నమ్మకాన్ని కలిగించడంలో ముందుంది.

వైకె లాబరేటరీస్ తన ప్రోడక్టలో ఒకటైన వాయు యంత్ర ఆర్గానిక్ గులికలను నాటు నుంచి కోత వరకు సమయం బట్టి వినియోగిస్తూ పండించిన పంటను పరీక్షల నిమిత్తం కేంద్రానికి అందజేసింది. పూర్తిస్థాయిలో పరీక్షించిన ఎన్ఐపిహెచ్ఎం (NIPHM) పెస్టిసైడ్స్ లేని బియ్యం గా ధ్రువీకరించారు. ఇటువంటి అవకాశం చాలా అరుదు. కాగా వాయి యంత్ర ఆర్గానిక్ గుళికలను మొదటి నాటు దశ నుండి రెండుసార్లు చల్లారని సదరు గుళికలను సైతం ఎన్ హెచ్ ఆర్ డి ఎఫ్( NHRDF) లో పరీక్షలు చేసిన అనంతరం వాడుతున్నారు. అదేవిధంగా మరో ప్రోడక్ట్ ఇంపెల్,క్యూరియల్ స్ప్రేను అగ్గి తెగులు ,మోయి పురుగుకు వాడినట్లు వివరించారు. ఈ పంట ఫలితాలను పరిశీలించిన సదరు కేంద్రం ఎన్ఐపిహెచ్ఎం ద్వారా సర్టిఫికెట్ను అందజేసింది. మిరప పంటలను సైతం వైకె లాబరేటరీస్ వారి సూచనల తొ ,బొటానికల్ ప్రొడక్ట్స్ వాయి ,యంత్ర ఆయుష్ తో పండించడం మన అమెరికా, మేక్సీకొ లాంటి యూ ఎస్ దేశాలకు అణువుగా పెస్టిసైడ్ కెమికల్స్ లేకుండా పాస్ అయ్యాయి రైతులకు మంచి లాభాలు చేకూర్చాయి. ఇటువంటి ప్రోడక్టను అందజేస్తున్న వాయి యంత్ర యాజమాన్యాన్ని సదరు ప్రభుత్వాలు అభినందించాయి.






## నాణ్యమైన ఉత్పత్తులను అందజేయడమే లక్ష్యం

వైకె లాబరేటరీస్ నుంచి నాణ్యమైన ఉత్పత్తులను పెస్టిసైడ్స్ లేకుండా అందజేయడానికి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. ఒక్కసారి రైతులు పండించే పంటలలో అర్ధ ఎకరాకు వైకె లాబరేటరీస్ ప్రోడక్టను వినియోగించి పంటను పరీక్షించుకోవచ్చని స్పష్టం చేశారు.పెస్టిసైడ్స్ కెమికల్స్ లేని పంటను పండిస్తూ నాణ్యమైన ధరకు రైతుల అమ్ముకోవచ్చు అన్నారు. ఆర్గానిక్ లో దిగుబడి రాదని రైతులకు ఒక అపోహ ఉందని, ఫెర్టిలైజర్ వాడుతూ పెస్టిసైడ్స్ ను వాడుకుండా వై కే ల్యాబరేటర్స్ ప్రోడక్ట ను వాడడం ద్వారా రైతుకు పంట దిగుబడి పెరుగుతుందన్నారు. వై కే ప్రొడక్ట్స్ హెర్బల్ ఎక్ట్రాక్ట్ గా వినియోగిస్తున్నామన్నారు. కాగా వై కే లో ఇప్పటివరకు అన్ని రకాల పంటలకు వినియోగించే 16 ప్రోడక్టను రైతులకు అందుబాటులో తెచ్చామని వివరించారు. వైకే లాబరేటరీస్ కు ఎన్ఐపిహెచ్ఎం ద్వారా దక్కిన అరుదైన గౌరవాన్ని తాము గర్వంగా ఫీల్ అవుతూ రైతుకు చేరువగా మరింత నాణ్యమైన ఉత్పత్తులను అందజేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తాం. తమ ప్రోడక్టలను ఇప్పటివరకు వినియోగిస్తున్న రైతులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

**L. వెంకటరమణ రాయుడు,**
**వైకే ల్యాబరేటరీ అధినేత**

---

## రంగంలోకి ట్రాఫిక్ మార్షల్స్



**దశ, హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు హైదరాబాద్ పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా 50 ట్రాఫిక్ పెట్రోలింగ్ బైక్‌లను, 100 మంది ట్రాఫిక్ మార్షల్స్‌ను అందుబాటులోకి తెచ్చారు. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రైవేట్ సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు."హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ తరపున ట్రాఫిక్‌కు సంబంధించిన రెండు ముఖ్యమైన కార్యక్రమాలు ప్రారంభించాం. ట్రాఫిక్ ఫోరమ్ కృషితో 100 మంది ట్రాఫిక్ మార్షల్స్‌ను, 50 ట్రాఫిక్ బైక్‌లను ప్రారంభించాం. వీటన్నింటినీ ప్రైవేట్ సంస్థలు అందించాయి. ఈ బైక్‌లు ట్రాఫిక్ జామ్‌లను నియంత్రించడంలో చాలా ఉపయోగపడతాయి. త్వరలో మరో 500 మంది ట్రాఫిక్ మార్షల్స్‌ను, 100 బైక్‌లను తీసుకురావాలని ప్రణాళికలు రూపొందించాం" అని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. తాజాగా ప్రవేశపెట్టిన పెట్రోలింగ్ బైక్‌లు అధునాతన సాంకేతికతతో రూపొందించినవి. వీటిలో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ , జీపీఎస్ ట్రాకింగ్, డాష్‌బోర్డ్, బాడీవోర్న్ కెమెరాలు వంటివి ఉన్నాయి. ఈ ఫీచర్లు ట్రాఫిక్ నియంత్రణకు, నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయడానికి, అత్యవసర పరిస్థితులకు త్వరగా స్పందించడానికి ట్రాఫిక్ పోలీసులకు సహాయపడతాయి.

## ప్రపంచ యూత్ ఛాంపియన్ షిప్ లో చికిత కు స్వర్ణం

### అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

**దశ, హైదరాబాద్:** కెనడాలో జరుగుతున్న ప్రపంచ యూత్ చాంపియన్షిప్లో స్వర్ణ పతకం సాధించి వరల్డ్ చాంపియన్గా నిలిచిన పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన చికిత తానిపర్తికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. అండర్ 21 కేటగిరీ ఫైనల్ లో కొరియాకు చెందిన పార్క్ యెరిన్పై విజయం సాధించి స్వర్ణం చేజిక్కించుకుని చికిత వరల్డ్ చాంపియన్గా నిలవడం దేశానికే గర్వకారణమని అన్నారు. ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత, లక్ష్యాన్ని సాధించాలన్న చికిత సంకల్పం యువతీ యువకులకు స్ఫూర్తిదాయమని అన్నారు. ఆటుపోట్లను తట్టుకుంటూ గ్రామీణ ప్రాంతం నుంచి ఒక్కో మెట్టు ఎక్కుతూ ఆర్చరీలో రాణించిన చికిత భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి గారు ఆకాంక్షించారు. చిన్ననాటి నుంచి చికితలోని ప్రతిభను గుర్తించి అందుకు అనుగుణంగా ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు.




## రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని తరలించొద్దు



**దశ, రంగారెడ్డి:** ఇటిగ్రేటెట్ కార్యాలయాల పేరుతో ప్రజలకు అందుబాటులో ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయాలను తరలించవద్దని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి బిఆర్ఆర్ నాయకులతో కలిసి జిల్లా బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి వినతిపత్రం అందజేసారు. ఇబ్రహీంపట్నం రిజిస్ట్రేషన్ కార్యాలయంను మంఖలకు తరలిస్తే ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల, మాడుగుల మండల ప్రజలకు అసౌకర్యలకు గురవుతని, సబ్ రిజిస్ట్రేర్ కార్యాలను తరలింపు నిర్ణయాన్ని ఉపసమరించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఫెయిల్ అయిందని, ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారంటిల హామీలు ఎక్కడని ప్రశ్నించారు.



**మన్సూరాబాద్ డివిజన్, వినాయక నగర్లో ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న రాంపల్లి రామేశ్వరి కుటుంబాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మొరిశెట్టి సంతోష్ కుమార్ మంగళవారం పరామర్శించి 20,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా బొమ్మలగూడి బీజేపీ కార్యాలయం సభ్యులు, మొరిశెట్టి సంతోష్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు**

దశ, మన్సూరాబాద్

## ఆగస్టు 30 నుంచి అసెంబ్లీ..!

**దశ, హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికలకు కొన్ని రోజుల ముందు రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 30వ తేదీన ప్రారంభం కానున్నాయి. దానికి ఒకరోజు ముందు ఈ 29న రాష్ట్ర మంత్రివర్గం భేటీ కానుంది. తెలంగాణ కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటారు. ఇదివరకే చర్చించిన అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపనుంది. మరుసటి రోజు నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.సమావేశాలు ప్రారంభమయ్యే రోజున ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ నేత, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సభ్యులు సంతాపం ప్రకటించనున్నారు. ఈ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ కమిషన్ నివేదికపై చర్చ జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ నివేదికను ప్రజల ముందు, అసెంబ్లీ ముందు పెట్టాలనే నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఈ సమావేశాలు ముఖ్యమైనవి. క్యాబినెట్ సమావేశంలో కూడా కీలకమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.